# Launch of BRICS 2021 Website

February 19, 2021

---

## బ్రిక్స్ 2021 వెబ్‌సైట్ ప్రారంభం

ఫిబ్రవరి 19, 2021

విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్, సుష్మా స్వరాజ్ భవన్‌లోని బ్రిక్స్ సెక్రటేరియట్‌లో భారత్‌కు సంబంధించిన బ్రిక్స్ 2021 వెబ్‌సైట్ www.brics2021.gov.in ను ప్రారంభించారు.

బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) కూటమి 15వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో భారత్ 2021లో బ్రిక్స్ సారథ్యాన్ని చేపట్టింది. బ్రిక్స్ 15: బ్రిక్స్ అంతర్గత సహకారం అనే థీమ్ కింద, కొనసాగింపు, ఏకీకరణ మరియు ఏకాభిప్రాయం ద్వారా సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై భారత్ విధానం తన దృష్టిని కేంద్రీకరించింది. ఏడాది కాలంలో బ్రిక్స్ కోసం ప్రాధాన్యతల్లో బహుళపక్ష వ్యవస్థ, ఉగ్రవాద నిరోధంపై సహకారం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల కోసం సాంకేతిక మరియు డిజిటల్ పరిష్కారాలు అలాగే పీ2పీ సహకారాన్ని పెంపొందించడం అనేవి ఉన్నాయి.

ఈ ప్రత్యేక వెబ్‌సైట్‌లో తాజా మరియు డైనమిక్ సమాచార భాండాగారాన్ని ఉంచనున్నారు. అదేవిధంగా డాక్యుమెంట్లు, పత్రికా ప్రకటనలు మరియు మీడియా గ్యాలరీ ఇంకా రానున్న ఏడాది కాలంలో నిర్వహించతలపెట్టిన కార్యక్రమాల కోసం రిజిస్ట్రేషన్ ప్లాట్‌ఫామ్‌తో పాటు బ్రిక్స్‌కు సంబంధించిన సమస్త సమాచారాన్ని ఇక్కడ ప్రదర్శించనున్నారు.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 19, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.